క్లుప్తంగా

నేటి నుంచి నక్కలపల్లి మారెమ్మ జాతర ప్రారంభం


అమ్మవార్ల ప్రతిమలు

కోటపల్లి: మండలంలోని నక్కలపల్లి గ్రామంలో కొలువైన మారెమ్మ జాతర ఈ నెల 16, 17తేదీల్లో నిర్వహించనున్నట్లు పూజారమ్మ వెంకక్క, పంగిడి లచ్చక్క తెలిపారు. ఏటా వర్షాకాలం మొదలైన తర్వాత సాంప్రదాయబద్ధంగా ఆదివాసీలు దేవతలను కొలుస్తారు. కాలినడకన ఆదివారం వేమనపల్లి మండలంలోని గోదావరి నదికి డప్పు వాయిద్యాలతో అమ్మవార్లకు జలాభిషేకం నిర్వహించారు. అనంతరం అమ్మవార్లను ఆలయానికి తీసుకొచ్చి జాతరను ప్రారంభిస్తారు. సోమవారం బోనాలు, మంగళవారం రథయాత్ర ఉంటుందని తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకోవాలని కోరారు.

లక్ష్మీదేవి ఆలయంలో భక్తుల రద్దీ


ఆలయ ప్రాంగణంలో భక్తుల రద్దీ

జన్నారం: మండలంలోని చింతగూడెం శ్రీలక్ష్మీదేవి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. జిల్లాతో పాటు, వివిధ జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణాలు భక్తులతో సందడిగా కనిపించాయి. లక్ష్మీదేవి, బానుమతి అమ్మవార్లకు భక్తులు బోనాలు వండి, ఒడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కాసిపేట: మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్‌స్కూల్లో కాంట్రాక్టు పద్ధతిలో ఇంగ్లిష్ బోధించుటకు అర్హత, ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఇంగ్లిష్ మీడియం విద్యార్థులకు బోధించుటకు ఈ నెల 17లోపు ధృవపత్రాలతో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించారు. ఎంఏ ఇంగ్లిష్, బీఎడ్ పూర్తి చేసిన వారు అర్హులని, వే త నం గరిష్టంగా రూ.18,200ఉంటుందని తెలిపారు.

పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడిగా శ్రీనివాస్

మందమర్రిరూరల్: మందమర్రి పట్టణ(మార్కెట్ ఏరియా) పద్మశాలి కులసంఘం అధ్యక్షుడిగా బత్తుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా సానవేన తిరుపతి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా ఓ. రాజశేఖర్, పిట్టల సుధాకర్, గోనె శ్రీనివాస్, లక్షెట్టి రమేశ్, పర్యవేక్షకులుగా చిలగాని సుదర్శన్, ఆవిడపు వెంకటేశం, గాదాసు బాపు, వెంకటయ్య, వనం సత్యనారాయణ వ్యవహరించారు.

బీజేపీ తాండూర్ నూతన కమిటీ ఎన్నిక

తాండూర్: బీజేపీ తాండూర్ మండల నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. మండలంలోని సుమంగళి ఫంక్షన్‌హాల్లో ఏర్పాటు చేసిన సమావేశానికి మండల సంరచన మద్దర్ల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై నూతన కమిటీని ప్రకటించారు. మండల అధ్యక్షుడిగా దూడపాక భరత్, ఉపాధ్యక్షులుగా కొండు రవి, రేవెల్లి శ్రీనివాస్, రవిగౌడ్, చిత్రు సావిత్రి కార్యదర్శులుగా కుంచ గణేష్, రామగౌని రమాదేవి, చుక్కల స్వప్న, గజ్జ రాజేష్, కోశాధికారిగా రాచర్ల సురేష్‌తో పాటు 35మంది సభ్యులను ఎన్నుకున్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా నూతన కార్యవర్గం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు శేషగిరి, తుకారాం, జిల్లా ఉపాధ్యక్షుడు పులుగం తిరుపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు కేశెట్టి విజయ్, నాయకులు సీతాలు, ఏమర్ల ప్రదీప్, పుట్ట కుమార్, గుజ్జేటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు 'రైతునేస్తం'

మంచిర్యాలరూరల్(హాజీపూర్): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుడిపేట రైతువేదికలో సోమవారం నిర్వహించే రైతునేస్తం కార్యక్రమానికి మండలంలోని రైతులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఏఓ కృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం సాయంత్రం 4గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి రైతులతో ముఖాముఖిలో మాట్లాడుతారన్నారు.

కాసిపేట/తాండూర్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సోమవారం ప్రారంభించే వానాకాలం రైతుభరోసా 2025 ప్రారంభ కార్యక్రమం కాసిపేట మండలం ముత్యంపల్లి, ధర్మరావుపేట, తాండూర్ మండలంలోని రేచిని, కిష్టంపేట రైతువేదికలలో ప్రత్యక్షప్రసారం ద్వారా ప్రదర్శించనున్నట్లు అధికారులు తెలిపారు. తాండూర్ ప్రారంభ కార్యక్రమానికి ఎమ్మెల్యే గడ్డం వినోద్ హాజరవుతారని, రైతులు కూడా పెద్ద ఎత్తున హాజరై ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షించాలన్నారు.

కల్వర్టు నిర్మించరూ..!



భీమారం: మండల కేంద్రం నుంచి ఆరెపల్లి ప్రధాన రోడ్డులో వైన్స్‌షాప్ సమీపంలో కల్వర్టు నిర్మించేందుకు ప్రతిపాదించిన స్థలంలో గుంతలు ఏర్పడి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ప్రధాన రోడ్డులో వర్షం వచ్చిన సమయంలో వచ్చే వరద నీటిని చెరువులోకి తరలించేందుకు పైపులు తెప్పించారు. ఈ మేరకు రెండేళ్ల క్రితం రోడ్డుని కొంతమేరకు తొలగించి, అక్కడ కల్వర్టు నిర్మించేందుకు ఏర్పాట్లు చేశారు. కానీ ఇప్పటివరకు పనులు ప్రారంభించలేదు. ప్రస్తుతం ప్రధాన రోడ్డుపై గుంతలు ఏర్పడి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. అధికారులు చర్యలు తీసుకొని గుంతలు పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు.

గాలివానకు నేలకొరిగిన స్తంభం

దండేపల్లి: మండలంలోని నర్సాపూర్–దండేపల్లి గ్రామాల శివారు మధ్య జిడ్డిగి శంకరయ్య అనే రైతు పొలం వద్ద గాలివానకు 25రోజుల క్రితం విద్యుత్ స్తంభం విరిగిపడింది. వైర్లు తెగి పొలంలో పడి ఉన్నాయి. విరిగిన స్తంభం స్థానంలో కొత్తది వేయాలని సంబంధిత రైతు విద్యుత్ అధికారులను అడిగితే పట్టించుకోవడం లేదని వాపోయాడు. ప్రస్తుతం పంటసాగు పనులు మొదలయ్యాయి. కొత్తస్తంభం వేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని కోరాడు. ఈ విషయమై విద్యుత్ ఏఈ బాపును సంప్రదించగా ప్రస్తుతం పోల్స్ అందుబాటులో లేవు, రాగానే వేస్తామని చెప్పారు.



రోడ్డుపై బురద.. ప్రజల వ్యథ



కోటపల్లి: మండలంలోని పిన్నారం గ్రామంలో ఎస్సీ కాలనీలోకి వెళ్లాలంటే బురద రోడ్డు దాటుకుంటూ వెళ్లాల్సి వస్తుందని పలుమార్లు కార్యదర్శికి విన్నవించినా పట్టించుకోవడంలేదని కాలనీవాసులు పేర్కొన్నారు. పిల్లలు, వృద్ధులు రోడ్డు దాటలంటే బురదలో నుంచి నడచుకుంటూ వెళ్లాల్సి వస్తుందని, వాహనదారులు బురదలో నుంచి వెళ్లే క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోవడంలేదని తెలిపారు. అధికారులు స్పందించి రోడ్డుపై ఉన్న బురదను తొలగించేలా చూడాలని కాలనీవాసులు పేర్కొంటున్నారు.

హడావుడి.. అసంపూర్తి!

- పనులు పూర్తికాకముందే ప్రారంభం
- అద్దె భవనంలోనే చింతపల్లి జీపీ కార్యాలయం


పనులు పూర్తికాకముందే ఏడాది క్రితం ప్రారంభించిన కొత్తభవనం


అద్దెభవనంలో కొనసాగుతున్న చింతపల్లి జీపీ కార్యాలయం

దండేపల్లి: గ్రామ పంచాయతీ కార్యాలయాలకు పక్కా భవనం ఉండాలనే సదుద్దేశంతో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద పంచాయతీ కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మించేందుకు గతంలో నిధులు మంజూరు చేశారు. దీంతో దండేపల్లి మండలంలోని చింతపల్లి గ్రామంలో పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరడంతో దానిని కూల్చివేసి, దాని స్థానంలో కొత్తభవనానికి నిధులు మంజూరు చేసి నిర్మించారు. కొత్త భవనం పనులు కొంత మిగిలి ఉండగానే గతేడాది జనవరి 30న అప్పటి ఎమ్మెల్యే దివాకర్‌రావు, హడావిడిగా పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అంతే తప్పా అప్పటి నుంచి ఇప్పటివరకు.. సుమారుగా 17 నెలలు గడుస్తున్నా మిగిలిన పనులు పూర్తిచేయలేదు. పంచాయతీ కార్యాలయాన్ని అందులోకి మార్చలేదు. పాత పంచాయతీ కార్యాలయం కూల్చినప్పటి నుంచి అద్దెభవనంలో అరకొర వసతుల మధ్య పంచాయతీ కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారు. ఈ విషయంలో పాలకులు, ఉన్నతాధికారులు స్పందించి, మిగిలిన పనులు పూర్తిచేయించి, పంచాయతీ కార్యాలయాన్ని నూతన భవనంలోకి మార్చాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి శ్రావణ్‌ను సంప్రదించగా ఇంటీరియల్ పనులతో పాటు, పెయింటింగ్ పనులు పూర్తికాలేదు. దీంతో కార్యాలయాన్ని అందులోకి మార్చడం లేదు. పనులు పూర్తిచేసిన వెంటనే కార్యాలయాన్ని అందులోకి మారుస్తాం అని చెప్పారు.

వయోవృద్ధులను ఆదుకోవాలి

దండేపల్లి: వేధింపులకు గురవుతున్న వయోవృద్ధులకు ప్రభుత్వం రక్షణ కల్పించి ఆదుకోవాలని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ దండేపల్లి మండల అధ్యక్షుడు పెరుమాండ్ల శంకర్‌గౌడ్ కోరారు. దండేపల్లిలో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. బస్టాప్ సమీపంలో గల గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ 2007 చట్టంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు కొండు సత్తన్న, అలిశెట్టి లక్ష్మణ్, బి.గంగయ్య, శంకర్, జి. గంగన్న పాల్గొన్నారు.


ప్లకార్డులతో వయోవృద్ధులు

మురుగునీటి పైపులను మూసివేసిన సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

నస్పూర్: పట్టణ పరిధిలోని కలెక్టరేట్ చౌరస్తా సమీ పంలోని ఓ హోటల్, ఫ్లడ్‌కాలనీ చౌరస్తాలోని ఓ బేకరీ నుంచి వెలువడే మురుగునీటిని పైపుల ద్వారా నేరుగా జాతీయ రహదారిపైకి వదులుతున్నారు. ఈ దుస్థితిపై 'రహదారులపైనే పారుతున్న మురుగునీరు' అనే శీర్షికన ఆదివారం ప్రచురితమైన 'సాక్షి' కథనానికి నగరపాలక సంస్థ అధికారులు స్పందించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ శివరామకృష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది పలు హోటళ్లు, దుకాణాలు, బేకరీల నుంచి రహదారులపైకి వెలువడుతున్న మురుగు నీరు పైపులైన్లను మూసివేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. ఇక నుంచి మురుగునీరు రహదారిపైకి రాకుండా చూసుకోవాలని దుకాణ దారులకు సూచించినట్లు తెలిపారు. తీరు మారకపోతే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


మురుగునీరు పైపులైన్‌ను మూసివేస్తున్న సిబ్బంది

'ఆపరేషన్ కగార్'ను నిలిపివేయాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న న్యూ డెమోక్రసీ నాయకులు

పాతమంచిర్యాల: ఆపరేషన్ కగార్ పేరుతో మోదీ ప్రభుత్వం కొనసాగిస్తున్న హత్యాకాండను నిలిపివేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మార్క్స్‌భవన్‌లో ఆదివారం పోస్టర్లు ఆవిష్కరించారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కోరుతూ ఈ నెల 17న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి లాల్‌కుమార్, అరుణోదయ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంతెన మల్లన్న, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, ఏఎఫ్‌టీయూ జిల్లా నాయకులు మేకల సురేందర్, చిన్నన్న, రాజేశ్వర్, సారయ్య పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

'చలో హైదరాబాద్' పోస్టర్ ఆవిష్కరణ

శ్రీరాంపూర్: ఆపరేషన్ కగర్ నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17న నిర్వహించే చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు తెలిపారు. ఆ పార్టీ కోల్‌బెల్ట్ కార్యదర్శి బ్రహ్మానందం శ్రీరాంపూర్‌లోని యూనియన్ కార్యాలయం వద్ద ఆదివారం ధర్నాకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నట్లు, దీనికి పెద్ద ఎత్తున కార్మిక వర్గం, ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు తరలిరావాలన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పోతుల కిష్టయ్య, మేకల రామన్న, గజ్జి మల్లేష్, యాదగిరి సదానందం పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న శ్రీనాథ్ గౌడ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్ గౌడ్

మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్‌లో ఆదివారం ప్రముఖ కవి, రచయిత డాక్టర్ దాసరి శ్రీనాథ్ గౌడ్ రచించిన భ్రమరనాదాలు వ్యాస సంపుటి గ్రంథమును బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సభాధ్యక్షులుగా కొమ్మెర విశ్వేశ్వర శర్మ, అమిరిశెట్టి రాజ్‌కుమార్, పానకంటి దక్షిణామూర్తి, గోపగాని రవీందర్ గౌడ్, తోకల రాజేశం, దండ నాయకుల వామన్‌రావు, భూపతి సంతోశ్, అల్లాడి శ్రీనివాస్, చిట్నేని హనుమంతరావు, దుర్గం రాజేశం గౌడ్, దాసరి సుశీల పాల్గొన్నారు.

21, 22తేదీల్లో సీపీఐ జిల్లా మహాసభలు


కరపత్రం ఆవిష్కరిస్తున్న కామ్రేడ్స్

బెల్లంపల్లి: భారత కమ్యూనిస్టుపార్టీ(సీపీఐ) మంచిర్యాల జిల్లా నాల్గో మహాసభలను ఈ నెల 21, 22తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ తెలిపారు. బెల్లంపల్లి పట్టణ సీపీఐ కార్యాలయంలో ఆదివారం మహాసభ కరపత్రాలను విడుదల చేసి ఆయన మాట్లాడారు. సుదీర్ఘ చరిత్ర కలిగిన సీపీఐ జిల్లా మహాసభలను మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించబోతున్నట్లు తెలిపారు. కామ్రేడ్స్ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎం.వెంకటస్వామి, బి.పూర్ణిమ, ఆర్.చంద్రశేఖర్, దాగం.మల్లేశ్, బెల్లంపల్లి పట్టణ, మండల కార్యదర్శులు ఆడేపు రాజమౌళి, బి.లక్ష్మీనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

మారిన విద్యుత్ అధికారుల ఫోన్ నంబర్లు

బెల్లంపల్లి: బెల్లంపల్లి విద్యుత్ అధికారులు, ఉద్యోగుల ఫోన్ నంబర్లు మారినట్లు పట్టణ విద్యుత్ శాఖ ఏఈ మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. మారిన నంబర్లు వినియోగంలోకి వచ్చాయని, విద్యుత్ అవసరాలు, సమస్యల పరిష్కారం కోసం కొత్త నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. బెల్లంపల్లి పట్టణ ఏఈ 87124 84117, సబ్ ఇంజనీర్ 87124 84124, ఫోర్‌మెన్ 87124 84115, సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్ 87124 84116, బజారు ఏరియా లైన్ ఇన్‌స్పెక్టర్ 87124 84113, బజారుఏరియా లైన్‌మెన్ 87124 84114, కాల్‌టెక్స్ ఏరియా లైన్‌మెన్ 87124 84120, రడగంబాల లైన్‌మెన్ 87124 84121, కాల్‌టెక్స్ సబ్‌స్టేషన్ 87124 84118, శివాలయం సబ్‌స్టేషన్ 87124 84122విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులు, ఉద్యోగులకు ఫోన్ చేయాలని ఏఈ కోరారు.

కార్మిక చట్టాల సవరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

పాతమంచిర్యాల: మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక చట్టాల సవరణ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని టీయూసీఐ రాష్ట్ర నాయకులు తోకల రమేశ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని హెచ్‌బీ గెస్ట్‌హౌస్‌లో ఆదివారం టీయూసీఐ జిల్లా ప్రథమ మహాసభ నిర్వహించారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నంది రామయ్య, టీయూసీఐ జిల్లా కార్యదర్శి జాడి దేవరాజ్, రాష్ట్ర నాయకులు తోకల రమేశ్, కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గుమ్మడి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తోకల రమేశ్

విజేతలకు బహుమతులు అందజేత


విజేతలకు ట్రోఫీ అందిస్తున్న నాయకులు

తాండూర్: మండలంలోని మాదారం టౌన్‌షిప్ ఎల్‌బీ స్టేడియంలో ఎంసీసీ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు ముగిశాయి. ఈ పోటీల్లో గంపల్లపల్లి జట్టు విజేతగా నిలువగా, మాదారం జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. విజేతలకు రూ.10వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.5వేల నగదు బహుమతులతో పాటు ట్రోఫీలు అందించారు. కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ సూరం దామోదర్‌రెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షుడు బయ్యా మొగిళి, నాయకులు పుట్ట శ్రీనివాస్, రఘునాథ్‌రెడ్డి, తిరుపతి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి శుభాకాంక్షల వెల్లువ


మంత్రి వివేక్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న నాయకులు

తాండూర్/మంచిర్యాలటౌన్: ఇటీవల నూతనంగా రాష్ట్ర కార్మిక గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదివారం మంచిర్యాలలోని తన నివాసానికి రాగా, ఆయన్ను పీఆర్టీయూ టీఎస్ నాయకులు, తాండూర్ మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమాల్లో పీఆర్టీయూ టీఎస్ అధ్యక్ష, కార్యదర్శులు కొట్టె శంకర్, బచ్చ మోహన్‌రావు, ఎంపీఎస్ వరప్రసాద్, నిచ్చకోల మహేశ్, వెంకటస్వామి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సూరం రవీందర్‌రెడ్డి, తాండూర్ మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు పేరం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఈసా తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలం దొనబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007–2008వ బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు 17ఏళ్ల తర్వాత ఆదివారం ఒకేచోట కలుసుకున్నారు. ఉన్నత చదువుల కోసం వివిధ ప్రాంతాలకు వెళ్లిన నాటి విద్యార్థులు పాఠశాల ఆవరణలో కలుసుకొని ఆనాటి ఆనందక్షణాలను పంచుకున్నారు. గత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంబురాల్లో మునిగిపోయారు. గురువులను ఆహ్వానించి సన్మానించారు. ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల రక్షణకు హైడ్రా ఏర్పాటు చేయాలి

బెల్లంపల్లి: ప్రభుత్వ భూముల రక్షణకు బెల్లంపల్లిలో హైడ్రా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని భారత కమ్యూనిస్టుపార్టీ (సీపీఐ) జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణ సీపీఐ కార్యాలయంలో ఆదివారం బెల్లంపల్లి మండల 12వ మహాసభను నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. బెల్లంపల్లిలో ప్రభుత్వ, సింగరేణి భూములు రోజురోజుకు దురాక్రమణ జరుగుతున్నాయన్నారు. కన్నాల శివారులోఉన్న ప్రభుత్వ భూములు కబ్జాదారుల వశమై, ప్రస్తుతం రియల్ వెంచర్లుగా మారాయని పేర్కొన్నారు. వీటిని కాపాడుకోవడానికి ప్రభుత్వ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. హైడ్రా కమిషన్ ఏర్పాటు చేసి కబ్జాదారుల పరమైన ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలన్నారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం పేదల పక్షాన మరింతగా ఉద్యమాలు సాగించాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. అంతకు ముందు సీపీఐ సీనియర్ నాయకుడు మూల శంకర్‌గౌడ్ ఎర్రజెండాను ఎగురవేశారు. అమరవీరుల స్మారక స్థూపానికి విప్లవ జోహార్లు అర్పించారు.

సీపీఐ మండల కార్యదర్శిగా లక్ష్మీనారాయణ..


లక్ష్మీనారాయణ

బెల్లంపల్లి మండల సీపీఐ కార్యదర్శిగా బొంతల లక్ష్మీనారాయణను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. మండల సహాయ కార్యదర్శులుగా మేకల తిరుపతి, గోమాస గంగారాం, కోశాధికారిగా మీనుగు లక్ష్మీనారాయణ ఎంపికయ్యారు. ఈ మహాసభలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎం.వెంకటస్వామి, బి.పూర్ణిమ, ఆర్.చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు దాగం మల్లేశ్, పట్టణ సీపీఐ కార్యదర్శి ఆడేపు రాజమౌళి, రాజేశం, నాయకులు పాల్గొన్నారు.